నూతన కాంతులు వెల్లి విరియాలి

నియోజకవర్గాల ప్రజలకు మాజీ ఎమ్మెల్యేల సంక్రాంతి శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, మదన్‌లాల్, సీపీ సునీల్

సత్తుపల్లి రూరల్/ వైరా రూరల్, జనవరి13: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి, వైరా మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోత్ మదన్‌లాల్ నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమన్నారు. ఈ సంక్రాంతి ప్రతిఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నానని తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, జనవరి 13: సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబంతో సంతోషంగా జరుపుకోవాలని ఖమ్మం సీపీ సునీల్ దత్ జిల్లా ప్రజలకు సూచించారు. సంక్రాంతిని సిరి సంపదలతో కనువిందుగా, కుటుంబంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కమిషనరేట్ పరిధిలో కోడి పందేలు నిర్వహిస్తే డయల్ 100కు లేదా స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్‌కు నెంబర్ 8712659123కు వాట్సాప్ చేయాలన్నారు.

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజుకు సత్కారం

ఎంపీ వద్దిరాజును సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఖమ్మం రూరల్, జనవరి 13: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు శనివారం సత్కరించారు. నగరంలోని ఎంపీ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంపటి ఉపేందర్, ఆకుల నాగేశ్వరరావు, వెంపటి కోటేశ్వరరావు, పోడటి శ్రీనివాసరావు, వెంపటి నర్సింహారావు, బుద్ధి రాధాకృష్ణ, వెంపటి రవి, రామిశెట్టి రమేష్, పోలంపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి అరెస్ట్

ముదిగొండ, జనవరి 13: స్థానిక పెట్రోల్ బంకులో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు.. ఖమ్మానికి చెందిన నాదెళ్ల కృష్ణప్రసాద్, ఇటీవల స్థానిక మణికంఠ ఐవోసీ పెట్రోల్ బంకుకు వచ్చి, ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంటానని హడావిడి చేశాడు. ఆస్తి తగాదాల నేపథ్యంలో ఇలా చేశాడు. ఆ సమయంలో అక్కడ బంకు సిబ్బందితోపాటు సాధారణ ప్రజలూ ఉన్నారు. చుట్టుపక్కల ఇళ్లు కూడా ఉన్నాయి. అతడిని బంకు సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించారు. రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

ఆలయాల్లో పారిశుధ్య పనులు

పెనుబల్లి, జనవరి13: ఈ నెల 22న అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా జరగనున్న దేవాలయాల పారిశుధ్య కార్యక్రమాన్ని పెనుబల్లి, వీఎం బంజర గ్రామాల్లో ఆలయాలు శుభ్రపచారు. ఆలయాల ఎదుట రంగవల్లికలు వేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్రా నర్సింహారావు, ఈవీ రమేశ్, అనుమోలు సాంబశివరావు, కోదండ రామాలయ చైర్మన్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పోతునూరు సుజాత**, W/o: **పోతునూరు పుల్లరావు**, వయస్సు : 44 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 3-7-335/35/10, పంపింగ్‌వెల్ రోడ్, ఖమ్మం నగరం, జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్జీలు, వైయిలు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాస్థయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం జిల్లా అశ్వారావుపుర రిజిస్ట్రారు మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ సర్వే నెంబరు : 160/ఆ1 మింజమలే, **డాక్యుమెంట్ నెం. 12654/2018** నివేశన భాళీ స్థల ప్లాటు నెం. 6, మొత్తంం విస్తీర్ణము : 114-64 చ॥గ॥ =95.85 చ॥మీ॥ గలట్టి ఆస్తికి సరిహద్దులు (Near H.No.3-7-335/40/2A) : **తూర్పు**: ప్లాటు నెంబరు : 21, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** ప్లాటు నెంబరు : 7, **దక్షిణము** : ప్లాటు నెం.5లో పోతునూరు పుల్లరావు గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

జాతీయ యువజన ఉత్సవాలకు 'అఖిల'

వైరా రూరల్, జనవరి 13: జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈనెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ యువజన ఉత్సవాలకు వైరా మండలం నారపనేనిపల్లి గ్రామానికి చెందిన కనక పూడి అఖిల ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా 7500 మంది ప్రతినిధులను ఎంపిక చేయగా, అందులో ఖమ్మం జిల్లా నుంచి ఏడుగురు ప్రతినిధులుండగా అందులో అఖిల ఒకరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603. NT-2580-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

JOBS

★నిరుద్యోగులకు ఉపాధి అవకాశం ప్రముఖ సంస్థ నందు అభ్యర్థులు కావలెను. ఏరియా ఇంచార్జ్, ఏరియా మేనేజర్ మండల కో-ఆర్డినేటర్, జీతం 15 వేల నుండి 30 వేల వరకు. సెల్ : 9963483482, 9642559255 KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వైరా టౌన్, ఖమ్మం నగరంలలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు, మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్, సత్తుపల్లి టౌన్‌లో పోటీలో పాల్గొని ముగ్గులు వేస్తున్న మహిళలు

ముందస్తు సం'క్రాంతి'

- సొంతూళ్లకు చేరిన విద్యార్థులు, యువతీ యువకులు
- ఇప్పటికే పిండి వంటలు పూర్తి చేసిన కుటుంబ సభ్యులు
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో ముగ్గుల పోటీలు

పెనుబల్లిలో సంక్రాంతికి పిండి వంటలు చేస్తున్న మహిళలు

పెనుబల్లి మండలంలో సిద్ధమైన నువ్వుల అరిసెలు

పెనుబల్లి/ కారేపల్లి/ ఖమ్మం వ్యవసాయం/ సత్తుపల్లి టౌన్/ వేంసూరు/ వైరా టౌన్, జనవరి 13: పల్లెల్లో సంక్రాంతి పండుగ సందడి కనిపిస్తోంది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అరిసెలు, చక్రాలు, చక్కలు తదితర పిండివంటలు చేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు. భోగిపండుగ రోజు నూతన వస్త్రాలు ధరించాలని సాంప్రదాయం ఉండడంతో షాపులు జనాలతో కిక్కిరిసిపోయాయి. పండుగ శోభ మండలంలోని ప్రతీ ఇంట్లోనూ సంతరించుకుంది. వివిధ ప్రాంతాల్లో పనులు, ఉద్యోగాలు చేసుకుంటున్న వారు పండుగ సెలవులు ఇవ్వడంలో పల్లెలకు చేరుకోవడంతో సందడి నెలకొంది. కుటుంబ సభ్యులంతా ఒక్క చోటుకు చేరి రకరకాల పిండివంటకాలు చేస్తున్నారు. అదేవిధంగా సంక్రాంతి ముగ్గులు ప్రతీ వాకిట్లో ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ముగ్గుల పోటీలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సీపీఐ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. వేంసూరులోనూ సీపీఐ మహిళా సమాఖ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే, వైరాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని సాయిబాబా ఆలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, లయన్స్‌క్లబ్ రీజన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే, ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో ఉన్న రిటైల్ కూరగాయల మార్కెట్లో శనివారం రిటైల్‌షాపుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరచిన మహిళలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ హాజరయ్యారు. నిర్వాహకులతో కలిసి మహిళలకు బహుమతులు అందజేశారు.

విద్యాసంస్థల్లో పొంగల్ వేడుకలు

సర్వజ్ఞ, అభ్యాసన పాఠశాలల్లో చిన్నారుల తలలపై భోగి పండ్లు పోస్తున్న యాజమాన్య బాధ్యులు, ఉపాధ్యాయులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 13: నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు వేసి విద్యార్థులపై రేగిపండ్లు పోశారు. గాలిపటాలు ఎగురవేసి సంక్రాంతి సంబురాలను చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొలిపార నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అభ్యాసన పాఠశాలలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా విద్యార్థిలు, మహిళా ఉపాధ్యాయులు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బోగిపండ్లు పోశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. డైరెక్టర్ గొల్ల పూడి రాంప్రసాద్, నాగేంద్రకుమార్, చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి తుమ్మల పరామర్శ


సునితారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు

తిరుమలాయపాలెం, జనవరి 13: మండలంలోని బచ్చోడు మాజీ సర్పంచ్ రామసహాయం సునితారెడ్డి ఇటీవల మృతిచెందారు. బచ్చోడులో ఆమె కుటుంబాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరావు శనివారం పరామర్శించారు. సునితారెడ్డి చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఎంపీపీ బోడ మంగీలాల్, బీరోలు సొసైటీ అధ్యక్షుడు రామసహాయం నరేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్ పాల్గొన్నారు.

కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్


రాజేశ్వరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

ఎర్రుపాలెం/ బోనకల్లు, జనవరి 13: మండలంలోని జమలాపురం గ్రామస్తురాలు అంకసాల రాజేశ్వరి ఇటీవల మృతిచెందారు. ఆమె భర్త అంకసాల శ్రీనివాసరావును, కుటుంబీకులను జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు శనివారం పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు చావా రామకృష్ణ, శీలం కవిత, పంబి సాంబశివరావు, మూల్పూరి స్వప్న శ్రీనివాసరావు, రామకోటయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు మండలం రావినూతల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఆర్ఎంపీ నలగడ్డ ధనమూర్తికి ఇటీవల బైపాస్ సర్జరీ జరిగింది. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం పరామర్శించారు. నాయకులు చేబ్రోలు మల్లికార్జునరావు, కొమ్మినేని ఉపేందర్, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు: సీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ హనుక్

వేంసూరు, జనవరి 13: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు, జూదం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెనుబల్లి రూరల్ సీఐ హనుక్ హెచ్చరించారు. శనివారం వేంసూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఎస్సై వీరప్రసాద్‌తో కలిసి మాట్లాడారు. మూడురోజులు సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని, దానికి భిన్నంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా యువత జలసాలకు అలవాటుపడి పక్కదారి పడుతూ బెట్టింగ్‌ల మోజులో తమ జీవితాలను నాశనం చేసుకోవంతో పాటు, కుటుంబసభ్యులకు బాధను అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఏదైనా ఉద్యోగం పొందాలంటే కేసుల కారణంగా జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతిఒక్కరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్ ఉంటుందని, ఫోన్‌కు వచ్చే ప్రతి మెసేజ్‌ను చాలా జాగ్రత్తగా పరిశీలించాలని, ప్రతి దానికి పరిశీలించకుండా ఒకే కొట్టడం వల్ల సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి తమ జీవితాలను కోల్పోతున్నారన్నారు. సమావేశంలో ఏఎస్సై వెంకటేశ్వరరావు, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసరా చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, ఫైజుద్దీన్, ఆచన భాస్కర్‌రావు, చంటి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెండోరోజూ గ్రంథాలయ భవన వ్యర్థాల తొలగింపు

పుస్తకాలను సేకరిస్తున్న గ్రంథాలయ సిబ్బంది

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 13: ఖమ్మం నగరంలోని పాత జిల్లాగ్రంథాలయ సముదాయం శుక్రవారం కుప్ప కూలిన సంగతి తెలిసిందే. ఇదేరోజు అధికారులు జేసీబీల సాయంతో వ్యర్థాలను తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. ఈ ప్రక్రియ రెండోరోజూ కొనసాగింది. గ్రంథాలయ సిబ్బంది శిథిలాల కింద సుమారు 300 పుస్తకాలను గుర్తించి సేకరించారు. ప్రక్రియను గ్రంథాలయ సెక్రటరీ ఏ మంజువాణి, డిప్యూటీ లైబ్రేరియన్ వీ అర్జున్ పర్యవేక్షించారు. గ్రంథాలయ ఇన్‌చార్జి, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ సిబ్బందికి ఎప్పటికప్పుడు మొబైల్‌లో సూచనలిచ్చారు.

ఎండిపోయిన మొక్కలను చూపుతున్న రైతు

మిరపతోటపై కలుపుమందు స్ప్రే చేసిన దుండగులు

కారేపల్లి, జనవరి 13: పంట చేతికొచ్చిన వచ్చిన మిరపతోటకు గుర్తుతెలియని వ్యక్తులు కలుపుమందు కొట్టిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన బోడ బాలాజీ నాలుగున్న ఎకరాల్లో మిరప సాగు చేశాడు. గుర్తుతెలియని కొంతమంది పంటకు గడ్డిమందు కొట్టడంతో పంట కాలిపోయింది. ఈ విషయమై కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

'సింథటిక్', 'నైలాన్' విక్రయిస్తే కఠిన చర్యలు

మధిర, జనవరి 13: సింథటిక్, నైలాన్ దారాలతో కూడిన గాలి పటాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర ఎఫ్ఆర్‌వో విజయలక్ష్మి హెచ్చరించారు. మధిర, బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లోని దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. ఈ దారాలతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

బేతుపల్లి కాలువ కబ్జా.. అధికారులకు రైతుల ఫిర్యాదు

కబ్జాకు గురైన కాలువను చూపుతున్న రైతులు

సత్తుపల్లి రూరల్, జనవరి13: మండలంలోని బేతుపల్లి పెద్దచెరువు ఆయకట్టు ఎడమ కాలువ కింద కాలువను మల్లెల బాబురావు అనే రైతు మడివరుస కాలువను తన పొలంలో కలుపుకొని సేద్యం చేసుకుంటున్నాడని శనివారం రైతులు ఐబీ డీఈకు ఫిర్యాదు చేశారు. కాలువను కలుపుకోవడం వల్ల చివరి భూములైన తమకు నీళ్లు రావడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువను యథాస్థితికి తీసుకొచ్చి తమ పొలాలకు నీరందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రైతులు రావి రామకృష్ణ, సిద్ధినబోయిన పుల్లయ్య, చెన్ను శ్రీనివాసరావు ఉన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

సత్తుపల్లి, జనవరి13: మండలంలోని రుద్రాక్షపల్లి పంచాయతీ సత్యంపేట గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమయికు వినతిపత్రం అందజేశారు. 30 ఏళ్ల క్రితం సత్యంపేట గ్రామాన్ని ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి నేటి వరకు అభివృద్ధికి నోచుకోలేదని ఆమెకు వివరించారు. అదేవిధంగా సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు దెబ్బతింటున్నాయని, పోడు చేసుకుంటున్న గిరిజనులు, గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని, గిరిజనులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు ఆపాలని ఎమ్మెల్యేను కోరారు.

పాస్టర్‌కు క్రైస్తవ సంఘం బాధ్యుల ఆర్థిక సాయం

కల్లూరు, జనవరి 13: మండలంలోని తాళ్లూరివెంకటాపురం గ్రామానికి చెందిన పాస్టర్ యోహాన్‌కు స్వతంత్ర క్రైస్తవ కమిటీ సంఘం ఆధ్వర్యంలో శనివారం రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యునోశ్‌కుమార్ మాట్లాడుతూ దైవ సేవకులకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పనిచేయడమే సంఘం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ అధ్యక్షుడు దాసరి డేవిడ్‌రాజు, మండల అధ్యక్షుడు తేళ్ల ఎబినేజర్, గౌరవ అధ్యక్షుడు తేళ్లూరి చంద్రరావు, పెరుమాళ్ల దయాకర్, చంద్రరాజు పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దు చేయాలి'

ఖమ్మం రూరల్, జనవరి 13: ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం(ఓపీఎస్) పునరుద్ధరించాలని, కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ ఎస్‌కే మహబూబ్ అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ మండల మహాసభ అధ్యక్షుడు పణతి మహేష్ అధ్యక్షతన శనివారం జరిగింది. మహబూబ్ అలీ మాట్లాడుతూ.. ఓపీఎస్ పునరుద్ధరిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. టీచర్ల బదిలీలు, ఉద్యోగోన్నతులు వెంటనే నిర్వహించాలని కోరారు. ఎంఈవో ఎం.శ్యాంసన్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్‌కే షమీ కూడా మాట్లాడారు. నూతన కమిటీని మహాసభ ఎన్నుకుంది. అధ్యక్షుడిగా నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పణతి మహేష్, ఉపాధ్యక్షులుగా ఎం.ప్రసాదరావు, శైలజ, కోశాదికారిగా సువర్ణప్రసాద్, కార్యదర్శులుగా సత్యనారాయణ, శ్రీనివాసరావు, కృష్ణారావు, నవీన్‌కుమార్, రంగమ్మ, శ్రీలత, మహేష్, ఆడిటర్‌గా శేషగిరిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కూసుమంచి, జనవరి 13: మండలంలోని జక్కేపల్లిలో శనివారం సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు గురుస్వామి, బండారు స్వామి, నాగుల్ మీరా, వంశీ, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

వివేకానంద జయంతి వేడుకలు

కొణిజర్ల, జనవరి 13: మండలంలోని చిన్నగోపతిలో స్వామివివేకానంద జయంతిని భారతీయ ఓబీసీ సమాఖ్య ముఖ్య సలహాదారుడు దునుకు వేలాద్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత వివేకానంత చిత్రపటానికి నివాళి అర్పించారు.

ఠాగూర్ విద్యాసంస్థల్లో జాతీయ యువజన దినోత్సవం

వైరా టౌన్, జనవరి 13: స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలోని క్రాంతి జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఎస్‌యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన క్రీడల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. తొలుత విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత.. స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవికుమార్ మాట్లాడుతూ నాడు వివేకానంద చెప్పిన మాటలను ప్రతిఒక్కరూ గుర్తించుకొని వారి బాటలో పయనించాలన్నారు. పాఠశాల, కళాశాల స్థాయి నుంచి చెడు వ్యవసనాలకు ఆకర్షితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ బాధ్యులు పాల్గొన్నారు.

పాలస్తీనాకు సంఘీభావంగా సీసీఏ బాధ్యుల మానవహారం

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 13: పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయేల్, అమెరికా దేశాలు చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తూ సీసీఏ ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీసెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన తెలిపారు. సీపీఏ ప్రతినిధులు, వామపక్ష పార్టీలు, వివిధ ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు మానవహారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సీసీఏ ప్రతినిధులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, డాక్టర్ రవీంద్రనాథ్, పోపూరి రవి మారుత్, రెహనాబేగం, కాకి భాస్కర్, దేవిరెడ్డి విజయ్, శేషగిరిరావు, బండారు రమేశ్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, సీపీఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, సీపీఎం నాయకులు ఎర్ర శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, పాముల మోహన్‌రావు తదితరులు ప్రసంగించారు. వామపక్ష, ప్రజాసంఘ నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, పోటు కళావతి, అశోక్, ఝాన్సీ, రమేశ్, సత్యనారయణ, రామయ్య, గాంధీ, ఆజాద్, మస్తాన్, రెహ్మాన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ముగిసిన 'సిక్స్ టు సిక్స్' క్రికెట్ పోటీలు

వైరా టౌన్, జనవరి13: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సత్రం బజార్‌లోని శ్రీనికేతన్ స్కూల్‌లో రేచర్ల రామయ్య జ్ఞాపకార్థం రేచర్ల బ్రదర్స్, సత్రం బజార్ యూత్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న సిక్స్ టు సిక్స్ క్రికెట్ పోటీలు శనివారం ముగిసాయి. ప్రథమ బహుమతి విక్టరీ బాయ్స్-2 వైరా రూ.12,116, ద్వితీయ ఆల్ ఆర